క్లుప్తంగా

బీజేపీ జిల్లా కార్యదర్శిగా చిరంజీవి


ఆలె చిరంజీవి

చౌటుప్పల్: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఆలె చిరంజీవిని నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ జిల్లా కోశాధికారిగా గుజ్జ సోమ నర్సయ్య


నియామకపత్రం అందజేస్తున్న పాశం భాస్కర్

మోత్కూరు : బీజేపీ జిల్లా కోశాధికారిగా మోత్కూరుకు చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు గుజ్జ సోమ నర్సయ్యను నియమిస్తూ ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు దీటి సందీప్, పోచం సోమయ్య, బీజేపీ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, ఎడ్ల రాము, మరాఠి అంజయ్య, మోహన్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట


చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

భువనగిరిటౌన్ : ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఎంపీ ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అమర వాది లక్ష్మీనారాయణ, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, తంగళ్లపల్లి రవికుమార్, బాల లక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి


నోటు పుస్తకాలు అందజేస్తున్న సురేష్‌బాబు

రామన్నపేట : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బాసరాజు సురేష్‌బాబు అన్నారు. ఆదివారం స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తటూరు గ్రామంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను బహూకరించారు. పదో తరగతి ఇంటర్ పరీక్షల్లో రాణించిన వారిని అభినందించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ గల పేద విద్యార్థులను ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, రాజశేఖర్ రెడ్డి, అక్కెనపల్లి రాము, బాసరాజు వెంకన్న, మేడి శ్రీనివాసులు, శివకోటి ప్రవీన్, మెరుగు లింగయ్య, భాషరాజు భిక్షం, మేడి రాజు, నర్సింహ, పోతుల స్వామి, జంగిలి సత్యనారాయణ, మల్లేష్ పాల్గొన్నారు.

అవకాశవాదులను ఓడించాలి


ప్రచారం నిర్వహిస్తున్న కేఎస్ ఆశలత

భువనగిరిటౌన్ : ఎంపీ ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించి ప్రజాస్వామ్య వాదులను గెలిపించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎస్ ఆశలత అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణ పరిధిలోని పగిడిపల్లి లో సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని తిప్పికొట్టాలంటే బీజేపీని ఓడించాలన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసే సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, చంద్రారెడ్డి, కాసు మాధవి, అంజయ్య, ఎల్లయ్య, రాజు, శివ, నాగమణి, బోడ భాగ్య, మారన్న, మల్లేష్, అజయ్ బాబు, రెడ్డి మల్లేష్ పాల్గొన్నారు.

ఈదురుగాలులు.. వర్షం

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలో ఆదివారం సాయంత్రం ఈ దురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. దీంతో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. పలు చోట్ల రోడ్డు పక్కన ఉన్న చెట్లు విరిగి కిందపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరగడంతో కరెంట్ సరఫరాను నిలిపివేశారు. మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి. పలు గ్రామాల్లో ఇళ్ల పైకప్పు రేకులు ఈదురుగాలులకు ఎగిరిపోయాయి.


సంస్థాన్‌నారాయణపురం : సర్వేల్ - గుజ్జ రోడ్డు మార్గంలో విరిగిన చెట్టు


మోత్కూరులో నేలరాలిన మామిడికాయలు


సంస్థాన్ నారాయణపురంలో నేలరాలిన మామిడికాయలు


గుండాల : తుర్కలషాపురంలో పిడుగుపాటుతో మృతి చెందిన పాడి గేదె


అడ్డగూడూరులో ఈదురుగాలికి ఒరిగిన రేకుల షెడ్డు


సంస్థాన్ నారాయణపురంల : వెంకబావితండాలో విరిగిన విద్యుత్ స్తంభం


ఆత్మకూరు(ఎం) : పిడుగుపాటుతో మృతి చెందిన ఆవును చూపుతున్న బాధిత రైతు


వలిగొండ : వెంకటాపురంలో పిడుగుపాటుకు మృతిచెందిన ఆవు

కొనసాగిన హోం ఓటింగ్


సుంకిశాలలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న వృద్ధుడు

చౌటుప్పల్ : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ముందుగా దరఖాస్తు చేసుకున్న 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. ఆదివారం మండలంలోని తంగడపల్లి, తూప్రాన్‌పేట, దండుమల్కాపురం, దేవలమ్మ నాగారం గ్రామాల్లో హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వద్ద అధికారులు ఓటు వేయించారు. కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి శ్రీనివాస్, ఆర్ఐ సుధాకర్‌రావు ఉన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి, రంగాపూర్, మల్యాల, జలాల్‌పూర్, తూంకుంట, మునీరాబాద్ గ్రామాల్లో అధికారులు ఆదివారం హోం ఓటింగ్‌ను ప్రక్రియను నిర్వహించారు.మండల వ్యాప్తంగా 35 మంది వృద్ధులు, వికలాంగులు హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకున్నారని ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు .

వలిగొండ : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ముందుగా దరఖాస్తు చేసుకున్న 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులకు కోసం చేపట్టిన ఇంటి వద్దకే ఓటు కార్యక్రమం కొనసాగుతుంది. ఆదివారం మండలంలోని ప్రొద్దటూర్, అక్కంపల్లి, సుంకిశాల, ఏదుళ్లగూడెం, వెల్వర్తి, గొల్నెపల్లి, వర్కట్పల్లి, నెమిలకాల్వ గ్రామాల్లో అధికారుల హోం ఓటింగ్ ద్వారా ఓటు వేయించారు. కార్యక్రమంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎస్వి రామరాజు, ఆర్ఎస్ఐ కరుణాకర్రెడ్డి, మైక్రో అబ్జర్వర్ నిఖిల్, శ్రీను,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపునకు కృషిచేయాలి


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

మోటకొండూర్ : బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపునకు కృషిచేయాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ప్రజలు మరోసారి మోసపోకుండా కార్యకర్తలు ఎక్కడిక్కడ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతం ఎన్నికలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, బొట్ల యాదయ్య, పల్లా వెంకట్‌రెడ్డి, పైళ్ల సత్యనారాయణ, సుదగాని రామదాసు, యాదయ్య, చామకూర అమరేందర్‌రెడ్డి, కృష్ణంరాజు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్

భూదాన్‌పోచంపల్లి : అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ విఫలమైందని బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంతో పాటు దేశ్‌ముఖి, పిలాయిపల్లి, జూలూరు, పెద్ద రావులపల్లి, దంతూర్, జిబ్లక్‌పల్లి గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోమటిరెడ్డి బ్రదర్స్, జానారెడ్డి కుమారులు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులకు రెండేసి పదవులు కావాలా.. కాంగ్రెస్ పార్టీలో వీరేనా మొనగాళ్లు అని ప్రశ్నించారు. గతంలో భువనగిరి ఎంపీలుగా పనిచేసిన కోమటిరెడ్డి బ్రదర్స్, బూర నర్సయ్యగౌడ్‌లు ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలెవ్వరూ అధైర్యపడవద్దన్నారు. ఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మల్లేశ్‌ను గెలిపించుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేశం, చిల్వేరు బాలనర్సింహ, గునిగంటి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించాలి : ఎమ్మెల్యే


భువనగిరిటౌన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్: కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని జమీలాపేట, నెమురగొముల గ్రామాల్లో ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల బడుగు బలహీన వర్గాల కోసం పని చేస్తుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాండురంగం, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

భువనగిరిటౌన్ : దళితులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో ఆదివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు దళితుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. దళితుల సమస్యలు పరిష్కారం కావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ప్రతిఒక్కరూ చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తంగళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, ప్రమోద్‌కుమార్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు


చౌటుప్పల్ : నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ వ్యాపారి సుర్వి అంజయ్యగౌడ్, పంతంగి గ్రామానికి చెందిన దూడల అశోక్‌గౌడ్‌తోపాటు పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పాత, కొత్త అనే బేధం లేకుండా అందరూ కలిసిమెలిసి పార్టీకోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మగౌడ్, బోయ దేవేందర్, నాయకులు బోయ రాంచంద్రం, పబ్బు రాజు, మొగుదాల రమేష్, తదితరులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఆదివారం ముఖ్య నాయకులు, బూత్ స్థాయి నాయకులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన పలువురు నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బొమ్మగాని స్వరూప, తీగల సావిత్రి, రేగోటి లక్ష్మి నారాయణ, గుండు లక్ష్మీ, గుడిపూడి కల్యాణి, గుడిపుడి నారాయణమ్మ, బర్మా యాదమ్మ, . తాయారమ్మ, సుద్దాల మల్లమ్మ, పెరమాల్ల లింగమ్మ, గొడుగు బాలామని, సుద్దాల నాగయ్య, గూడెపు మహేష్, రేగోటి నాగమణి ఉన్నారు. కార్యక్రమంలో ఆవిశెట్టి అవిలిమల్లు, పురుగుల వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి,రామచంద్రు, యాదయ్య, రాజు, అంజయ్య, ఉప్పలయ్య, సురేష్, శ్రీను, రాహుల్, నర్సింహా, నజీర్ పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆశీర్వదించాలి


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

మోటకొండూర్: ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ఇక్కుర్తి, మాటూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఝెల్లంల సంజీవరెడ్డి, ఇల్లందుల మల్లేష్‌గౌడ్, పచ్చిమట్ల మదార్ గౌడ్, సిరబోయిన మల్లేష్‌యాదవ్, వంగపల్లి మహేందర్, అనంతుల నవీన్‌రెడ్డి, బోయిని ఝాన్సీ, మల్లేష్, అశోక్ పాల్గొన్నారు.

మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు ఎన్నికల ఇన్‌చార్జ్ వెంకటనారాయణగౌడ్‌తో కలిసి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం కోసం ఆచరణకు సాధ్యం కానీ హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వాటిని అమలు చేయలేక కుంటిసాకులు చెప్పుకుంటూ తప్పించుకుంటుందని విమర్శించారు. మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కేవలం ఐదు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. కార్యకర్తలు ఎలాంటి అధైర్యపడొద్దన్నారు. రానున్న రోజులు బీఆర్ఎస్ పార్టీవేనని తెలిపారు. ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, నాయకులు డిల్లీ మాధవరెడ్డి,ఆలె నాగరాజు, ఊడుగు మల్లేష్, తాడూరి పరమేష్, దుబ్బాక శశిధర్‌రెడ్డి, అతహర్‌పాష, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, నర్సింహ,అల్మాసిపేట కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వేముల వీరేశం


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీర్నెముల, సూరారం తాజా మాజీ సర్పంచ్‌లు ముత్యాల సుజాత, పోలబోయిన అండాలు నర్సింహలు తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీకోసం అంకిత భావంతో పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో చేరినవారిలో యాదవసంఘం అధ్యక్షుడు జింకల నాగరాజు, చల్ల సత్యప్రకాష్, చల్ల అంజయ్య, ప్రకాష్, నోముల దశరథ, లింగయ్య, స్వామి, వంశీ, ఏబూషి భిక్షం, ఓర్సు రాములు, నేమనంది అశోక్, భిక్షం, ఆవుల అశోక్, దాసరి నర్సింహ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల నర్సింహ, ఎండీ అక్రం, విష్ణుయాదవ్, పెసరు నర్సిరెడ్డి, గంగుల వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రవీన్‌కుమార్, రమేష్, గంగరాజు, ఎడ్ల వెంకన్న, సైదులు, శ్రీను, దాసరి సతీష్, నర్సింహ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న మొగులయ్య

రామన్నపేట : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతికార్యకర్త పని చేయాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన బూత్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఓటరును విధిగా మూడుసార్లు కలిసి కేంద్ర పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొనే బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. పార్టీ మండలఅధ్యక్షుడు పల్లపు దుర్గయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసెంబ్లీ కో కన్వీనర్ మడూరి ప్రభాకర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు డి.వెంకటేశం, బి.మధుకర్‌రెడ్డి, జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, జంగిలి కోటిలింగం, గుండాల అంజయ్య, తాటిపాముల లింగస్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం పనిచేయాలి కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలోని 26, 27వ బూత్‌లలో పన్నా ప్రముఖ్‌లతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఊదరి రంగయ్య, పల్లె వెంకట్ రెడ్డి, ఎర్ర గణేష్, కొండాపురం దుర్గయ్య, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, పర్నె మహేశ్వర్‌రెడ్డి, బ్రహ్మచారి, రవీందర్‌రెడ్డి, యాదిరెడ్డి, పోలేపల్లి భాస్కర్, బొడ్డు ఎల్లయ్య, బాతరాజు లింగస్వామి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రాజాపేట : మండలంలోని బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2005–2006బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు రాజమల్లయ్య, వేణు, సుజాత, సౌమ్య, సత్యవతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం'

ఆలేరురూరల్ : ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ పల్లె శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని మంతపురి, బాహదూర్‌పేట గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, నోముల చంద్రశేఖర్, కొరుటూరి సతీష్, ఉప్పలి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదులను ఓడించాలి


మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

సంస్థాన్ నారాయణపురం: కులతత్వం , మతోన్మాదాన్ని పోషిస్తున్న అవకాశవాదులను ఓడించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించే నాయకుడు జహంగీర్‌ను భువనగిరి ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు సైకిలాబ్‌బాబు, దోనూరి నర్సిరెడ్డి, జీ.శ్రీనివాసాచారీ, తుమ్మల నర్సిరెడ్డి, యాదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లలిత, నర్సింహ, రాములు పాల్గొన్నారు.

మోత్కూర్ : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నిరంతరం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రాచకొండ రాములమ్మ,అడ్డగుడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్ కూమార్, మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, దడిపల్లి ప్రభాకర్,మామిడి కష్ణ, చింతల కష్టారెడ్డి, మాంద్ర చంద్రయ్య, పాల్గొన్నారు.

బొమ్మలరామారం : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొప్పని పద్మ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, బాల్ నర్సింహ, యాదగిరి, నరేష్,ముక్కెర్ల పున్నమ్మ, సల్లూరి కుమార్, ఎల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జానకీపురం ,చౌల్ల రామారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిర ణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశ పెడుతన్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు చేయి గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్ , ఇటికాల చిరంజీవి, జోజి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, కొప్పుల నిరజన్ రెడ్డి, కుక్కునూరు విష్ణువర్ధన్ , బాలెంల సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని ప్రచారం

భువనగిరి రూరల్ : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. మండలంలోని గంగసానిపల్లి, మన్నెవారిపంపు గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చీరిక సురేష్‌రెడ్డి, వినోద్ కుమార్, మాటూరి అనీల్, బబ్బూరి సురేష్, మహేష్, బోయిని బిక్షపతి, పద్మ గంగాధర్, శెట్టి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.